# పిల్లి మొగ్గలు

భూపయ్యగారు తనకొడుకు రాఘవరావుకి రామనాథయ్యగారి రెండో అమ్మాయిని చేసుకుంటామని ఆ ఉదయంపూట కబురు పెట్టటంతో, ఆ రోజూ మర్నాడూ ఆవూరివారందరికీ వేరే భోజనాలు చెయ్యవలసిన అవసరం కన్పించలేదు. ఎక్కడచూసినా ఇద్దరూ, ముగ్గురూ, నలుగురూ మనుషులు చేరటం - ఇదేమాట, ఇదేసందడి, ఇదే గుసగుసలు; చెరువుదగ్గర, పొలంగట్లమీద, వంతెనమీద, వరండాల్లో, వంటిళ్ళల్లో; వయసులో వున్నవాళ్ళూ, వయసుమీరినవాళ్ళూ, వయసు మళ్ళినవాళ్ళూ, అంతా ఎవడో యోగివచ్చి కపీపాటికి ఊళ్ళోవాళ్ళందరికీ తలో వీసెడు బంగారము ఇస్తాడన్నంత సంభ్రమము, ఆశ్చర్యము కల్గించిందా వార్త. అరుచుకుంటూ చెప్పేవాడొకడు, చిరునవ్వుతో చెప్పేవాడొకడు, కంటిగిలుకుచాటున చెప్పేవాడొకడు, నొసల్లెగరేసి నోరు తెరచి చెప్పేవాడొకడు, నమ్మనవాడొకడు, అసలు మాట్లాడలేకపోతున్నవాడింకొకడు.

ఇహ రామనాథయ్యగారి కుటుంబం సంగతి సరేసరి. బయటవున్న సంరంభమంతా మనసు పట్టరాని ఆనందంతో ఉక్కిరిబిక్కిరై ఏదో శక్తికి నిబద్ధులై పోయారు. కీలకం ఎక్కడుందో తెలియకుండా మద్రాసులో అటూ ఇటూ జయ్యిన వెళ్ళి జయ్యినవచ్చే 'ఎలక్ట్రిక్' ట్రెయిన్లమాదిరుంది ఇంట్లోవాళ్ళస్థితి. వాళ్ళెప్పుడూ చూస్తుండే బిందె, తొట్టె, రోలు, స్తంభం, పాకా అన్నీ కొత్త అర్థాన్నీ, కొత్త అందాన్నీ తెచ్చుకున్నవి. రామనాథయ్యగారిభార్య కనకమ్మగారు ఉప్పెన వచ్చినంతపనిగా బడబడ మాట్లాడేస్తూ వచ్చేపోయేవాళ్ళని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది.


## నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 15 అ.
పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిగేపి- నెల్లూరు జిల్లా.


రామనాథయ్యగారు లోపల పొంగుకొస్తున్న భావావేశాన్ని పైకి కనపడనీయకుండా కాస్త తమాయించుకు తిరగాలని వ్యర్థప్రయత్నాలు చేస్తున్నాడు.

"బుడ్డా డెక్కడి కెళ్ళాడే గేదెల్ని తోలుకుపోకుండా? ... పదిగంటల వేళవుతుంటే" అన్నాడాయన ఆఖరుకి.

ఈమాటలేమీ వినిపించుకునే స్థితిలో లేని కనకమ్మగారు ఒకచేత్తో ఏదో చట్టీ, రెండో చేత్తో పెద్దచెంబూ పట్టుకుని గబగబా బయటకువచ్చి చేతులూపుతూ అన్నది:

"ఏమండీ! ఆ బయటికిపోయి ఆ మంగలాడెక్కడున్నాడో కాస్త పిలవకూడదూ? రాముడితల, అబ్బబ్బ! ఎంత రోతేస్తుంది? అన్నీ నేను కనుక్కుంటే కనుక్కున్నట్టు, లేకపోతే లేదూ..."

**సి. ధర్మారావు**

భార్య ఎంత బిగ్గరగా అరుస్తుంటే అంత బాగా వినిపించుకోని అలవాటులోవాడు రామనాథయ్యగారు. భార్య చెంబు చేత్తో పట్టుకొచ్చిన కారణంగా పాలు తియ్యటానికని గేదెని ఇవతల కట్టెయ్యమంటున్నదని ఊహించి చరచరా చావిట్లోకిపోయి గేదెనూడతీసి బయట మేకుకు కట్టివేద్దామనుకున్నవాడు కాస్తా వరండాలోకి తోలుకొచ్చేస్తున్నాడు.

"అయ్యయ్యో! నా రాత పాడుగానూ... ఆగే దెక్కడికండీ, ఇదంతా తోలుస్తున్నారూ? ఆ మంగలాణ్ణి పిలవండంటే ......"

"మంగలాడేమిటే?"

"ఆగేదేమిటి?"

"పాలు తీసావని"

"పాలుతీసి ఎంతసేపైందండీ, అయ్యో! నా రాత పాడుగానూ..." ఈ ధోరణిలో వుంది వాళ్ళ పరిస్థితి ఇహ రామనాథయ్యగారి అత్తగారి పరిస్థితి గగ్గోలుగా వుంది వరండాలో ఓమూల చతికిలబడి మనవగాల్నుద్దేశించి "సరోజమ్మా! అమ్మాయ్, సరోజమ్మా!" అని కేకలు. లోపల్నుంచి మనిషీరాదు, సమాధానమూ రాదని తెలుసు. తెలిసి అరుస్తూంటుంది.

"నా బంగారానివిగదే నాతల్లీ! ఎంతకళే తల్లీ నీముఖాన! ఆలచ్చిందేవే పుట్టిందిగదే నాతల్లీ...నువ్వు పుట్టినప్పుడే అన్నాను కాదుటే ఆమాట నేను...నా చిట్టితల్లీ..." ఇలా సాగుతున్నది ఆమె వాక్ప్రవాహం.

కథానాయిక అంతా కలలావున్న ఈ అయోమయంలో సాధ్యమైనంతవరకు ఎవరికీ కనుపించకుండా ఇంట్లో అటూ ఇటూ తిరుగుతున్నది ఈ పెళ్ళిలో ప్రత్యేకమైన విశేషం తెలియని పిల్లలు పెళ్ళన్న కోలాహలంలో వున్నారు.

ఇంత అలజడికి కారణం వున్నది. భూపయ్యగారు ఆ ఊళ్ళోకల్లా పెద్దఆసామి; ఎనభై ఎకరాల రైతు పెద్దమండువాలోగిలి ఇల్లూ, తోటా, దొడ్డీ, అట్టహాసం. సరే. జమీపద్ధతిలోని అందరు పెద్దరైతులకు మల్లే కొద్దో, గొప్పో అప్పువున్నా అది అంత లెక్కలోదిగా ఎవరూ చెప్పుకోరు. ఇహ రాఘవరావో, తండ్రికి ఒక్కగానొక్కడు, బుద్ధిమంతుడు, అందగాడు, పట్టణంలో డాక్టరుకోర్సు నాలుగోయేడు చదువుతున్నవాడు. రామనాథయ్యగారు అయిదుగురు బిడ్డలతండ్రి. ఏడెనిమిదెకరాల ఆస్తి ఒకకొడుక్కీ, పెద్దకూతురుకీ పెళ్ళిళ్ళు చేశాడు. ఈరెండోకూతురుసంగతి ఆలోచిస్తున్నాడు. ఇంకా ఇద్దరు మగపిల్లలున్నారు.

పోనీ ఈరెండుకుటుంబాలకీ ఏదైనా దగ్గరసంబంధము వున్నదాంటే అదీ లేదు. ఈమధ్యే చనిపోయిన భూపయ్యగారి భార్య రమణమ్మగారితరఫున రామనాథయ్యగారు అతిదూరపు బంధువు. ఆ చుట్టరికాన్ని పురస్కరించుకుని ఆయన పెద్దరైతుగదా అని భూపయ్యగార్ని పులుముకుని తిరగటానికెప్పుడూ ప్రయత్నించలేదు; ఆయన స్వాభిమానం గల మనిషి. ఎవరింటికీ సాధారణపరిస్థితుల్లో వెళ్ళే అలవాటులేని రాఘవరావుమాత్రం తను వూళ్ళోవున్న రోజుల్లో రామనాథయ్యగారింటికి వాళ్ళ పెద్దబ్బాయి వెంట వెళ్తూండేవాడు అప్పుడప్పుడూ. అది అతని వినయవిధేయతలకీ, పేదవాళ్ళనే తూష్ణీంభావములేని బంధుప్రీతికీ తార్కాణంగా చెప్పుకునేవాళ్ళు ఊళ్ళో. అంతకుమించి ప్రత్యేకసంబంధమేమీ లేనికుటుంబాల్లో వియ్యము సంభవించిందంటే సంచలనకారకం కాదూ మరి?

* * *

మొదట్లో ఆశ్చర్యచకితులైన మనుషులు క్రమంగా ఆ 'థ్రిల్' నించి కోలుకుంటు

న్నారు. ఆ తర్వాత విషయం పూర్వాపరాల్ని గూర్చిన ఆలోచనలో, జిజ్ఞాసలో పడ్డారు. వాళ్ళవాళ్ళహృదయాల్లో ఏదో వుంటుంది. దానికి తగ్గట్టుగా వాళ్ళ మెదడుల్ని వంచుకుంటారు, వంకరచేస్తారు. అందులో తెలివైనవాళ్లు అంతకంటె తక్కువ తెలివైనవాళ్ళ మెదడుల్ని వంచటానికి ప్రయత్నిస్తూ, విరగ్గొట్టటానిక్కూడ వెనుదియ్యరు. మొత్తంమీద తర్జనభర్జనలు జరుగుతున్నయ్. మొదటిరోజుల్లో నూటిగానే ఆ వివాహవిషయాన్ని ప్రస్తావనలోకి తెచ్చినవాళ్ళు ఇప్పుడు పరోక్ష పద్ధతుల్ని అవలంబిస్తున్నారు.

పెళ్ళి ముహూర్తాలవీ నిర్ణయించుకున్నారు. ఆడపెళ్ళివారు లగ్నలేఖ పంపే గడువుదగ్గర పడుతున్నది.

ఆ సాయంకాలము ఊరు తూర్పువైపు బజారుమూల నలుగురూ చేరి పిచ్చాపాటీ మాట్లాడుకుంటున్నారు. సంభాషణ రకరకాలవిషయాలమీదనుంచి పాకి వూళ్ళో పెళ్ళివిషయంమీదికి మళ్ళింది. ఒకడు దగ్గరగా చేరి గొంతు తగ్గించి అన్నాడు.

"అయితే నర్సయ్యబాబాయ్! భూపయ్యగారు ఇట్టా ఎందుకు చేస్తన్నాడంటావ్?"

నర్సయ్యగారు నోట్లో చుట్టతీసి బూడిదరాలుస్తూ ఏదో అనబోతున్నాడు.

"ఆ! రాఘవరావుకి మొదట్నుంచీ ఈళ్లమ్మాయంటే ఇష్టమే ననుకుంటా" అన్నాడు యువకుడొకడు ఇంతలోనే. ప్రపంచపద్ధతుల్లో ఇంకా అతని మనస్సు చెడినట్టు లేదు. లేకపోతే ఇంత పెద్ద విషయానికి అంత చిన్న కారణం అంటగడతాడా? ఏదో పెద్ద 'కూపీ' తియ్యవలసినంత సంగతి వుండివుండాలి. అందు చేత అందరూ అతన్ని "పానకంలో పుడకలా నువ్వేమిటిరా, బాబాయ్‌ని చెప్పనీయక" అని మందలించారు. పెద్దవాడు నర్సయ్యగారన్నాడు.

"ఆగండిరా. అన్నీ కొప్పడతారేరా? ఆడు చెప్పేదేదో చెప్పనీయండి" అని పైపంచ మోకాళ్ళచుట్టూ చుడుతూ "అయితే అబ్బాయ్!, సుబ్బారావ్! నువ్వు అన్నది నిజమే అనుకుందాము. మరా సంగతి ఇంతకాలము ఏదో పేద్దరహస్యములా గుంచాల్సిన పనేముందిరా?" నర్సయ్యగారు చిరునవ్వు నవ్వాడు. సుబ్బారావుదగ్గరనించి సమాధానము లేదు. నర్సయ్యగారి ప్రశ్నకి జవాబుకూడానా? అందరూ నవ్వారు. ఆఖరికి ఆయనన్నాడు

"నాకూ ఏంతో చటల్లేగురా, అయినా ఒకటనుకుంటా. మీరు పరీక్షగా సూస్తన్నారో లేదో రాగవరావుకి వెనకొచ్చినంత జోరుగా సంబంధాలు ఈ రెండుమూడేళ్లనించీ రాటల్లేదు..."

"అవును, అదీ నిజమే..."

"ఆ, మరి ఎందుకనంటావ్?"

ఎవరూ మాట్టాడలేదు. అది ఆయనే చెప్పాలి:

"పాపం లాగ పెరిగిపోయిందంటరా, ఋణం" శ్రోతల్లో ఆసక్తి హెచ్చింది. బాగా దగ్గరకు జరిగారు.

"ఏదో కొద్దో, గొప్పో వుందని అంటారుగాని, ఇంతపాప మనుకోలేదే బాబాయ్"

కాస్సేపు నిశ్శబ్దం.

"అయితే, ఎంతుండొచ్చునంటావ్ బాబాయ్?"

"సరిగ్గా మన కెట్టా అంతుబట్టదిగాని, రెండులచ్చల పైచిలుకే..."

"అబ్బా, అందుకనే మరి..."

"ఆ, అదైనా నాకు తెల్సినంతమట్టుకి ......"

"ఛా! మరి నీకు తెల్సినట్టు ఎప్పుడూ అనలేదేమే బాబాయ్?"

"ఎబ్బే! మనకెందుకురా ఒకళ్లసంగతి అనవసరంగా ఇప్పుడేదో మాటొచ్చిందిగనకన్నా గానీ..."

శ్రోతలకి అది నమ్మకపోవటానికి కారణమేమీ కన్పించలేదు.

"ఎందుకూ, నామట్టుకి నానేత్తో నేను ఎనభైఅయిదు వేలు పట్టుకొచ్చా ఈ అయిదారేళ్లనుంచీ ఇక ఒక్కసారిగామాలు ఒక పదివేల పద్దొకటి చెల్లువేయించుకొచ్చా"

శ్రోతలు దట్టమైన ఆలోచనలో పడ్డారు. వాళ్ల ఆలోచనల్లాగ చీకటి వ్యాపిస్తోంది చుట్టూ. కాస్సేపాగి రామయ్యగారి వెంకటసుబ్బయ్య అన్నాడు.

"ఇది నిజమైతే అయివుండొచ్చు, ఆ పాపము పుణ్యము నాకు తెలవదుగాని ఒకటి మట్టుకి తెల్సు..."

శ్రోతలు తిరిగి శ్రద్ధాళువులై ఆయనవైపు తిరిగారు.

"నిరుడు ఊడ్పుల్లో ఒకసారి ఆళ్ల కుమ్మెతచేలో నిలగట్టిననీరు బుంగలు పడిపోయింది. చెపుదామని యెల్లా ఆళ్లింటికి. మిట్ట మధ్యాహ్నం. రాగవరావు ఎవడో బైరాగాడితో చెయ్యి చూపించుకుంటున్నాడు. రాగవరావు - ఇంకా స్నేయితు డెవడో వుండాడు- ఇద్దరూ బైరాగి మాటలకి ఎగతాళిగానవ్వుతున్నారు. నవ్వొద్దని ఆళ్ళమ్మేమో కొప్పడతన్నది. ఆ డొకమాటన్నాడు..."


"ఏమని?"

"'మీ అబ్బాయికి దూరపు సంబంధము జయముండదని'. వాళ్లమ్మంది, 'నవ్వుతా

"స్త్రీలు తమకు తెలియదని ఒప్పుకొనే సంగతి ఒక్కటన్నా ఉన్నదంటావా?"

"ఒకటి ఉన్నది. తల్లీ తండ్రీ చూసిచూసి ఇటువంటి వాడికి తన్నిచ్చి ఎందుకు పెళ్లి చేశారో అనే విషయం."


# బహిష్టు ఆగినదా?




ఎంతకాలంనుంచి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు సైనను **దేవీపిల్సు** తిరిగి అపాయంలేకుండ సక్రమపరచును. ఇండియా గవర్నమెంటు (సి డి ఎల్/688) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరీ క్రింద రిజిస్టరుచేయబడినది. ఇది గ్యారంటీ ఔషధము అనేక యోగ్యతాపత్రములు కలవు. నకలి మందులు వాడి మోసపోవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0. నెలలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం

# సంతాన నిగ్రహం




**స్పెక్ పిల్సు** రిజిస్టర్డు నెం. 266, గ్యారంటీ ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగింపదు. ఇతర నకలి మందులు వాడి మోసపోవద్దు. అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి. పి. పి. వేరు.

**SEENU & Co., P. B. No. 1638 ( .T ) Madras-I.**

బ్రాంచీలు : సింగపూరు, కౌలాలంపూర్. ఏజంట్సు : సిలోన్, రంగూను.

ప్రాతినిధ్యంలేని తావులలో ఏజంట్లు కావలెను.

"మీ కుక్కను వెతికి పట్టి ఇచ్చిన వారికి 50 రూపాయల బహుమతి ఇస్తామని ప్రకటించ మంటారా?"

"అవునండీ! 50 కాదు 100 రూపాయలయినా ఇస్తాను"

"పాపం ఆ కుక్క చాలా నమ్మకమైనది కాబోలు - అంత ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు."

"ఎంత మాత్రం కాదు. మనలో మాట. అది నా కుక్క కాదు. మా ఆవిడది. దీని విషయంలో ఎంత బహుమతి అయినా ఇస్తానని చెప్పవచ్చు. ఏమంటారా! దాన్ని కాస్తా మూడు రోజుల క్రిందే సంతర్పణం చేశాను.

రేమిటి, నీ జాతకంలో కూడా అట్టానే వుందట,' అని. ఇక సరే ఈ వూళ్ళోనూ చుట్టుపక్కలా ఈ పిల్లకి చాల్న పిల్ల లేదు గదా!" అపాడు వెంకటసుబ్బయ్య. శ్రోతలం మళ్లీ ఆలోచనలో పడ్డారు. వర్సయ్యగారన్నాడు.

"అట్లా అనుకున్నా రమణమ్మగారు చచ్చిపోయిందిగదా! ఇక ఈళ్లకి పట్టుకున్న దేమిటి ఇయన్నీ"

"అందులో బూపయ్యగారికి కిట్టాం టియ్యం చేవడ దనలు"

మొత్తంమీద ఇదంత నమ్మదగ్గది కాదన్నట్టు తేల్చారు నలుగురూ.

ఇంతలో వాళ్లకి పరిచితమైన దగ్గు విన్పించింది. నలుగురూ మాట్లాట్టం మానేశారు. ఆ కంఠం వెంకయ్యగారిది. ఆయన్ని మామూలుపరిస్థితుల్లో నూటిమనిషని నలుగురూ ఒప్పుకుంటారు. ఎందుకైనా మంచిదని అందరూ నోరు మెదపకుండా కూర్చున్నా రప్పుడు. ఆయనదగ్గరకొచ్చి చుట్టచుడుతూ అన్నాడు.

"ఒరేయ్, ఇందాకట్నుంచీ కొట్టుకొండుండి ఇన్నాను. ఏమి ట్రా ఆ పిచ్చి కూతలు? ఇప్పుడంటే అన్నారుగాని మళ్ళీ

# ★ పిల్లి మొగ్గలు ★

అనబోకండా పాపపు మాటలు. కళ్ళు పోతయ్"

"ఆ ఎదో తోసనికబుర్లులేవే" అన్నాడు ఒకడు.

"తోసని కబుర్లయితే ఇట్టాగా?" అని కాస్సేపాగి అన్నాడు. "దాని సంగతి నేను జెపుతా ఇనండి. పెళ్లి తర్జనభర్జనలో భూపయ్యగారింటికాడ మావోడు లేడూ? ఆడికి రాగవరావుకి మొదట్నుంచీ ఈపిల్లదానిమీదే సూపు. అయితే లాంచనాలు కూడా పెట్టుకోలేని ఈ సంబందం ఆళ్లమ్మకి సుతరామూ ఇష్టంలేదు. ఈవూళ్లోనో దగ్గిర్లోనో కాస్తి యెల్తనిపిచ్చుకుండా కట్నం ఇచ్చేకాడ చేసుకోవాలనుండేది. బూపయ్య - ఆయన దర్మరాజు - ఏమీ మాట్టాడేవాడు కాదు. ఇకామె రొల్లిపోయింది. ఉప్పుడీడిష్ట పెకారమే కాని స్తన్నాడాయన. అంతేగాని ఈ యెదవకబుర్లేం కాదు." ఎవరూ మాట్టాడలేదు.

"ఇంకా కూకున్నారేరా, అన్నాలే శవ్వలా?" అని రోజూలాగ చావడిపాకలో పడుకోటాని కెళ్లిపోయాడు. ఆయనముందు ఎవరూ మాట్టాడలేరు. అది ఆయన నూటి స్వభావానికి విజయం. తాత్కాలికమైనా, ధర్మము, అధర్మము ముఖాముఖి ఎదురొన్నప్పుడే దేనికైనా స్పష్టమైన విజయం లభించేది. అది రామాయణ, మహాభారతకాలాల్లో జరిగేది. కాని ఇప్పుడు అధర్మం, ధర్మాన్ని అధర్మంగా ఎదుర్కొంటుంది. అందు చేత ధర్మం, ధర్మంగా ఎదుర్కోవాలంటే ఓడి తీరుతుంది.

వెంకయ్యగారెళ్లాక సంభాషణ క్రమంగా కోలుకుంది.

"ఇష్టమంట మొదట్నుంచీ, ఇష్టం! ఇక డబ్బుమీదేనా ఇష్టంలేంది? కట్నాలూ అస్తులూ వదులుకుని ఎవడైనా ఎర్రగా బుర్రగా వుందని అడ్డమైనదాన్నీ చేసుకుంటాడా? అసలాడు బస్తీలో ఇట్టాటాళ్లనెంతమందిని చూశాడో?..."

"మీరెరగరు, ఈళ్ళ తాతయ్య రామయ్యని. మూడు పెళ్లిళ్లు ..." అన్నాడు ముసలిపండు శీతయ్య.

"మంచిమాటన్నావు, తాతా! చేసుకోటం, మొహం కొట్టేశాక వదిలెయ్యటం ...మళ్లీ ఇంకోదాన్ని..."

"ఓరి, ఎవరికి తెలియనయ్‌రా! ఇట్టాటి రొయ్యిన్ని బుద్దులు లేకపోతే, మా దులచ్చలాసామి మాదెకరాలాడి ఇయ్యాని కెళ్తాడూ? ఎక్కడైనా వుందా లోకంలో ఇది? ఇష్టాలంట, ఇష్టాలు" అన్నాడు నర్సయ్యగారు పంచ దులుపుకుని లేస్తూ.

* * *

లగ్న లేఖ పంపేది రేపనగా రామనాథయ్యగారి బావమరది వచ్చాడు, సరుకులికి గుడివాడ వెళ్లామని. రామనాథయ్యగారు కస్సుమని లేచాడు.

"గుడివాడా లేగు, బెజవాడా లేదు, ఎవళ్లింటి కాళ్లు పొండి. 'వియ్యానికైనా, కయ్యానికైనా ఈడూజోడూ' అన్నారు పెద్దలు. ఆళ్లకి లేకపోతే మనకైనా వుండాలి జ్ఞానం..."

బావమరది మొహాన నెత్తురుచుక్క లేదు. కనకమ్మగారంది:

"మూడురోజుల్నుంచి ఇట్టా సాగించారురా...ఏమిటో ఇది, బంగారమంటి సంబంధం..."

"నోర్ముయ్! బంగారం! బంగారమైతే ఈ యదవ మొహాలదగ్గిరికి రావొచ్చారు..."

"అయ్యో, మన్నిమాశా?...అమ్మాయిని చూసిగానీ..."

"అదిగో పళ్ళూడగొడ్తాను...నీ అందం, నీ పిల్లఅందం చూసి పడి ఛస్తున్నారు ... నీకూ నాకూ తెలియకపోతే లోకం కోడై కూయటల్లా?"

బావమరది అన్నాడు. "నువ్వూరుకో అప్పా! ఏమిటి బావయ్యా ఇంతకీ?"

"ఏమి టేమిట్రా ఇంకా? ఇంకా నయం, పిల్లదాని గొంతుకోసేవాళ్లే మన్యాయంగా, ముండల ముటాకోరుకిచ్చి! ఇంతెందుకురా, నేనన్నీ ఆలోచించే చెప్తున్నాను, నీకొక దణ్ణం, పెళ్లిలేదు, పెటాకులూ లేదు నువ్వింటికిపో." ఈ కేకలు విన్నాక ఇహ ఈ పెళ్ళి జరగదని లోకానికి రూఢి అయింది. అయితే ఈవార్త భూపయ్యగార్నీ, ఆయన హితుల్నీ తప్ప ఎవర్నీ ఆశ్చర్యపరచలేదు. అది ఆయన్ని క్రమంగా ఉద్రేకపరచింది; రాఘవరావుని దిగులు పరచింది. నేడు సమాజంలో ధర్మం పిల్లి మొగ్గలు వేస్తోంది. ★

## రహస్య గ్రంథం

"దాంపత్య రహస్యము" అను శాస్త్రీయ గ్రంథం (పటములతో) 254, పుటలు గలది.

వెల రూ. 2/- పోస్టు ఖర్చు వేరు.

V. చంద్రా & కో., 28, అయ్యా ముదలివీథి, సౌకారుపేట, :: మద్రాసు.